జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 16 | జులై | 2025 ♦ పేజీలు : 3



# స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రోడ్లపై ప్రయాణిస్తే స్పష్టంగా వన మహోత్సవం ప్రభావం కనిపించేలా చర్యలు
- ఆగస్టు మొదటి వారం నాటికి అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ పారిశుద్ధ్య నిర్వహణ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక జిల్లాలోని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత

మిగతా 2 లో...



## ప్రతి ఒక్క అధికారి విధులను
# సమర్థవంతంగా నిర్వర్తించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ కార్యాలయలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ప్రభుత్వ సిబ్బందికి తప్ప నిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు
- క్యాంటీన్ లో టీ త్రాగి, డబ్బులు చెల్లించిన జిల్లా కలెక్టర్
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** : స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి,ప్రభుత్వ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్మిక శాఖ, జిల్లా ఖజానా కార్యాలయం,భోజన శాల,కలెక్టరేట్ రెవెన్యూ విభాగం, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉపాధి అధికారి,టూరిజం, డిఆర్డీవో, టౌన్ ప్లానింగ్,వ్యవసాయ శాఖ,విద్యాశాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ, భూ సేకరణ విభాగం, ఏడి డ్రగ్స్ కంట్రోల్, ఏడి మైన్స్, భూ సేకరణ, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాలను, రికార్డు రూములను, ఓపెన్ లాంజ్,టాయిలెట్స్,

మిగతా 2 లో...



# ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఆగస్టు 15 నాటికి ఆయిల్ పామ్ ప్లాంటేషన్ నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలి
- కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయిల్ పామ్ పంట సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతి పదికన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్,

మిగతా 2 లో...

- వర్షం కోసం రైతన్నలు ఎదురు చూపులు. ముదిరి పోతున్న వరి నారుమడి.

## వాన వాన ...
# నీ జాడ ఎక్కడ..

**నేలకొండపల్లి, జులై 15 ప్రజా జ్యోతి :** నైరుతి రుతుపవనాల మందగమనం..గాలులు బలహీనంగా వీస్తుండడంతో పెరిగిన ఎండలు మరికొద్ది రోజులు ఇదే పరిస్థితి ఉండే అవకాశం...అల్పపీడనం ఏర్పడితేనే రుతుపవనాల్లో కదలిక ఆకాశమంతా మబ్బులు.. నేలంతా చిత్తడి.. రోజంతా ముసురు.. కాదంటే జోరు వాన కురవాల్సిన



**తిరుమలాయ పాలెం, జూలై 15, ప్రజాజ్యోతి :** అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను తిరుమలాయపాలెం పోలీసులు, రెవెన్యూ అధికారుల సమన్వయంతో సీజ్ చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని సుద్ద వాగు తండా శివారు ముజాహిద్ పురం గ్రామపరిధిలోని పల్లె ప్రకృతి వనం, ముజాహిద్ పురం వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచడంతో సమాచారం తెలుసుకున్న తిరుమలాయపాలెం మండలం రెండవ ఎస్సై రామ లింగారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ లు సమన్వయంతో

మిగతా 2 లో...

## అక్రమంగా నిలువచేసిన
# ఇసుక డంపులు సీజ్

- రెండు ఇసుక డంపులు సిజ్ చేసిన ఎస్సై రామలింగారెడ్డి, డిప్యూటీ తెహసిల్దార్ సుధీర్.
- శుద్ధ వాగు తండా గ్రామ శివారులో సుమారు 30 ట్రాక్టర్ల ఇసుక నిలువలు.
- అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం... ఎస్సై రామ లింగారెడ్డి.



## ప్రతి ఒక్క అధికారి విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి




(మొదటి పేజీ తరువాయి...)

క్యాంటీన్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉద్యోగుల భోజనశాల గదిలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయ తనిఖీ లో భాగంగా విద్యా శాఖ అధికారులతో మాట్లాడుతూ,జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని వంద శాతం అక్షరాస్యత సాధన దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10వ తరగతి ఓపెన్ స్కూల్ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టి,సంపూర్ణ అక్షరాస్యత మండలంగా ప్రకటించేలా కార్యాచరణ చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇటుక బట్టిలలో పని చేసే వారి పిల్లలకు తప్పనిసరిగా విద్య అందేలా చూడాలని అన్నారు. ప్రతి శాఖలో సిబ్బంది ఔట్ సోర్సింగ్,డిప్యూటేషన్ అధికారుల హాజరు కూడా బయో మెట్రిక్ ద్వారా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ప్రతి వారం ప్రజావాణి దరఖాస్తుల స్టేటస్ తో పాటు ప్రతి శాఖలోని అధికారులు, సిబ్బంది హాజరు వివరాలు అందించాలని అన్నారు.అధికారులు, సిబ్బంది ముందు అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని, వైద్య కారణాలపై సెలవుల్లో ఉన్న ఉద్యోగుల కారణాలు సహేతుకంగా ఉన్నవి,లేనివి పరిశీలించాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని,దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యాలయం లోపల ఓపెన్ లాంజ్ లలో పచ్చదనం కొరకు మంచి మొక్కలు నాటాలని,ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యాలయ పరిసరాల్లో ఖాళీ ప్రదేశాల్లో వన మహోత్సవం క్రింద మొక్కలు నాటాలని, గ్యాప్ లన్ని భర్తీచేయాలని కలెక్టర్ అన్నారు.క్యాంటీన్ పరిశీలించి వ్యాపారం ఎలా నడుస్తుంది, ఆర్థికంగా లాభాలు ఉన్నయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.క్యాంటీన్ లో టీ త్రాగి, కలెక్టర్ స్వయంగా డబ్బులను చెల్లించారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే.శ్రీనివాస రావు, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటల్లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ సౌకర్యం ఏర్పాటుపై సంబంధిత అధికారులతో మంగళవారం సాయంత్రం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఇప్పటి వరకు 4472 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుకు పరిపాలన అనుమతులు మంజూరు చేసామని, 2522 ఎకరాలలో మొక్కలు నాటితే 931 ఎకరాలలో మాత్రమే డ్రిప్ ఏర్పాటు కావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆయిల్ పామ్ సాగుకు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, వారం రోజులలో పురోగతి కనిపించని పక్షంలో వేరే కంపెనీలకు అవకాశం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 15 నాటికి జిల్లాకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని, ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.జిల్లాలో పెరుగుతున్న విస్తీర్ణం అనుగుణంగా ఒకే కంపెనీపై ఆధారపడకుండా పలు కంపెనీల ద్వారా త్వరగా మన రైతుల పొలాల్లో డ్రిప్ సౌకర్యం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ రైతులకు అవసరం ఉన్న చోట విద్యుత్ లైన్స్ షిఫ్టింగ్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కోసం రైతులు డబ్బులు చెల్లించిన సత్వరమే పని జరిగేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి.మధుసూదన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య,హార్టికల్చర్ అధికారిణి అనిత,ఏడిఏలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వాన వాన ...
# నీ జాడ ఎక్కడ..

(మొదటి పేజీ తరువాయి...)

జూలై నెలలో ఎండలు మండిపోతున్నాయి. అసలు ఇది వానాకాలమా..? లేక ఎండాకాలమా? అనే అనుమానం వస్తోంది. ఎప్పుడో వచ్చిన రుతు పవనాలు ఎటుపోయాయి అనే సందేహం కలుగుతోంది. ఆ స్థాయిలో ఎండలు ప్రజలను భయపెడుతున్నాయి. విస్తృతంగా వర్షాలు కురవాల్సిన సమయంలో ఉక్కపోతతో అల్లాడుతున్నారు. సోమవారం పలుచోట్ల 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వర్షాకాలం ప్రారంభమై రెండు కార్తేలు వెళ్లి పోయినప్పటికీ సరైన వర్షాలు పడకపోవడంతో వర్షం కోసం మళ్లీ ఎదురు చూసే రోజులు వచ్చాయి. వానాకాలం ప్రారంభమై నైరుతి రుద్దుపవనాలు ముందుగానే వచ్చాయి. ఆకాశంలో మేఘాల రోజు దట్టంగా కమ్ముకుంటున్న వర్షాలు జాడ మాత్రం లేదు. మృగశిర కార్తీ ముందు మూడు రోజుల పాటు మండలంలో సిరిజల్లలతో కురిసిన వర్షం ఆ తర్వాత మళ్లీ వర్షాలు పడలేదు. కానీ రెండు రోజులు వర్షాలు పడ్డాయి దీంతో రైతులు బోరు బావుల్లో వద్ద నారుమడులు పోసుకున్నారు. కానీ చెరువు కుంటల కింద దున్నకాలు దున్నారు. నారు పోసుకునేందుకు విత్తనాలు తెచ్చి పెట్టుకున్నారు. వర్షాలు పడకపోవడంతో ఇక్కడ రైతులు అయోమయంలో పడిపోతున్నారు. మండలంలోని వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్నలు, పండిస్తారు.

### ముదిరిపోతున్న నారుమల్లు

సాగుకు రైతుల ఏర్పాటు చేసుకున్నారు. నారు మడులు. బోరు బావల వద్ద ఇప్పటికి తుకాలు పోసుకొనగా, ఈ తుకలు ముదిరిపోతున్న వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు.

## అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపులు సీజ్

(మొదటి పేజీ తరువాయి...)

సుమారు 30 ట్రాక్టర్ల రెండు ఇసుక డంపులను పరిశీలించి ఎలాంటి అనుమతి లేకపోవడంతో సీజ్ చేసి నివేదికను మండల తాసిల్దార్ కు తెలియజేసినట్లు వారు తెలిపారు.నిబంధనల మేరకే ఇసుక కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనుమతి లేకుండా ఇసుక నిలువ చేసి తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రామలింగారెడ్డి హెచ్చరించారు.

## భర్త మందలించాడని భార్య ఆత్మహత్య



**సత్తుపల్లి జూలై15(ప్రజా జ్యోతి).** భర్త మందలించాడని భార్య ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సిద్ధారం గ్రామానికి చెందిన గొల్లమూడి దుర్గాభవాని (28) తన భర్త గోపి సోమవారం రాత్రి మద్యాహ్నం సేవించి భార్యను మందలించటంతో, మనస్థాపానికి గురి అయిన ఆమె ఇంట్లో ఉన్న యాంటీబయాటిక్ టాబ్లెట్ వేసుకోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మంగళవారం మృతి చెందింది. గత ఐదు సంవత్సరాల క్రితం వారి ఇరువురు ప్రేమ వివాహం చేసుకోగా, వారికి కుమార్తె కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.వన మహోత్సవం,పారిశుద్ధ్య నిర్వహణ,సీజనల్ వ్యాధుల నియంత్రణ, త్రాగు నీటి సరఫరా,ఉపాధి హామీ పనులు,ఇందిరా మహిళా డెయిరీ,తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు, మునిసిపాలిటీ ల ఆధ్వర్యంలో పరిపాలన సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమం క్రింద అవెన్యూ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ లపై అధిక శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటే ఆస్కారం చాలా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం అవెన్యూ ప్లాంటేషన్ పంచాయతీ రోడ్డు, ఆర్ అండ్ బీ రోడ్డు, పట్టణాలలో మేయిన్ రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున జరగాలని అన్నారు.జిల్లాలో రోడ్డు వైపు పిచ్చి మొక్కలు అధికంగా పెరిగాయని, వీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు వెంబడి ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు.ఆగస్టు నెలలో జిల్లా రోడ్లలో ప్రయాణిస్తుంటే వన మహోత్సవం ప్రభావం స్పష్టంగా తెలిసేలా మార్పు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో బ్లాక్ ప్లాంటేషన్ స్థలాలను ఫైనల్ చేయాలని,మియావాకీ పద్ధతిలో మొక్కలు నాటాలని, ప్రతి మండలంలో అటవీ శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు మంచి మొక్కలు నాటాలని చిన్న అడవి లాంటి ప్రాంతాన్ని సృష్టించాలని అన్నారు.బ్లాక్ ప్లాంటేషన్ లో ముఖ్య అతిథులు పాల్గొనేలా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కు రెగ్యులర్ వాటర్ సప్లై ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో కూడా 2 ఎకరాలలో అర్బన్ పార్క్ ఏర్పాటుకు స్థలాలను గుర్తించి,అక్కడ ఎటువంటి మొక్కలు నాటాలో ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు .జిల్లాలో ఆగస్టు మొదటి వారం నాటికి బ్లాక్ ప్లాంటేషన్, రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలం పనితీరు పరిశీలించి బాగా పనిచేసిన మండలాలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండటం చాలా కీలకమని అన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే అక్కడ తప్పనిసరిగా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్,అంగన్వాడీ కేంద్రాలు,భవిత సెంటర్ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే చేయాలని, ఆ ప్రాంతంలో మరింత సమర్థవంతంగా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపాలిటీకి ప్రభుత్వం అందించే బడ్జెట్, ఆర్థిక సంఘం నిధుల నుంచి అవసరమైన పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుద్ధ్యం, పబ్లిక్ స్పేస్, పచ్చదనం, టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్ పై పట్టణాలలో అధికంగా దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.డిసెంబర్ చివరి నాటికి ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న నీటి కాల్వలో పిచ్చి మొక్కల తొలగింపు,పూడికతీత పనులు ఉపాధి హామి క్రింద యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాట్లలో భాగంగా మధిర నియోజకవర్గం పరిధిలో 5 మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద క్యాటిల్ షెడ్ ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి లబ్ధిదారులను పశువుల పంపిణీ కోసం ఎంపిక చేయాలని, మొదటి విడతలో ప్రస్తుతం పశువులు ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరా మహిళా డైయిరీ అంశంలో ఎక్కడైనా ఎటువంటి పొరపాట్లు చేయాలని చూసినా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో జూలై చివరి నాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అన్నారు.సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని, ప్రతి మండలంలో అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎన్ని మొక్కలు నాటుతున్నారు, ఎన్ని అందుబాటులో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఎత్తైన మొక్కలు కావాలో ఎంపీడీవోలు రెండు రోజులలో రిపోర్ట్ అందించాలని ఆదేశించారు.ప్రైవేట్ ఆస్పత్రులలో నమోదయ్యే డెంగ్యూ, మలేరియా కేసుల సమాచారం కూడా స్థానిక సంస్థలకు ప్రతిరోజు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ భవనాల పెండింగ్ ఆస్తి పన్ను వసూలు నోటీసులు జారీ చేయాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కన్వర్జెన్స్ సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిఎంహెచ్ఓ డా.కళావతి బాయి, మున్సిపల్ కమీషనర్లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో రైతులకు సీతారామ నీరు అందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

- పసుమర్తి చందర్రావు



**కల్లూరు జూలై 15(ప్రజా జ్యోతి):** ఇటీవల కాలంలో వర్షాలు పడక నీళ్లు లేక రైతులు వేసినటువంటి పంట పొలాలు ఎండిపోతుంటే రైతులం దరూ కలిసి ఖమ్మం జిల్లా రైతు సమన్వ య సమితి మాజీ కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రావు అధ్యక్షతన రైతు పక్షం నాయకులు పత్రికా సమావేశం నిర్వహించి రైతులు తమ పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయ ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ కి ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రివర్యులకు పత్రిక సమావేశం ద్వారా విన్నవించుకోవ డం జరిగింది.రైతుల బాధలు తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు తక్షణమే సీతారామ ప్రాజెక్ట్ నుంచి నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీళ్లు వదిలించడం జరిగింది. మరొకసారి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు మీద ప్రేమను చూపిస్తూ నీళ్లు వదిలి ఎండిపోతున్న పంటలను కాపాడినందుకుగాను రైతుల తరఫున రైతు పక్షం నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.మాజీ జెడ్పిటిసి షేక్ యాకూబ్ అలీ, మాజీ ఎంపీటీ సీలు దామల రాజు, దాసరి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ బంకా బాబు,సత్తుపల్లి నియోజకవర్గం సేవా దళ్ అధ్యక్షులు పాప బత్తిని నాగేష్, కళ్యాణపు వెంకటేశ్వరరావు, యాసా శ్రీకాంత్, షేక్ ఈసూబ్,గుమ్మడిదల ప్రవీణ్ రైతులు పిచ్చిరెడ్డి, కుసునూరు బాల నాగేశ్వరరావు, పోట్రు రామారా వు, గుండ్ల రవీంద్ర, కుంచాల గురవ య్య, ఉబ్బన దేవదాసు, దొంగల కృష్ణ, పాల్గొన్నారు.

# తుర్క కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గా షేక్ బడే సాహెబ్



**సత్తుపల్లి జూలై15(ప్రజా జ్యోతి ):**తెలంగాణ తుర్కా కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామానికి చెందిన షేక్ బడే సాహెబ్ ను నియమించినారు.సోమవారం హైదరాబా దులో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ చేతులమీదుగా నియామక పత్రం అందజేశారు .ఈ సమావేశమునకు శాసనమండలి సభ్యులు అమీర్ అలీ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. సమావేశ అనంతరము రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ ను కలిసి తుర్క కాశల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నన్ను తుర్క కాశ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి మా జిల్లా కమిటీ తరఫున సభ్యులు షరీఫ్, రహీం,కరీమ్,బాదుషా,ప్రత్యేక ధన్యవాద ములుతెలిపారు.

# ఆయిల్ సాగుతో అధిక దిగుబడులు

- జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్..



**తల్లాడ, జులై 15 (ప్రజాజ్యోతి ):** తల్లాడ మండలంలోని తెలగారం గ్రామములోనీ దేవరపల్లి భాస్కర్ భూమిలో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ప్రోగ్రామ్లో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్, ఉద్యాన అధికారి నగేష్, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ అవగాహన కల్పించారుజిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని,చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని,మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు ఎస్సీ ఎస్టీలకు లకు 100 శాతం, బీసీలకు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం,ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్నిరైతులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

- టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు సుదర్శనం..



**తల్లాడ, జులై 15 (ప్రజా జ్యోతి):** టీసీసీ రాష్ట్ర నాయకులు ఎండి సుదర్శన్ మంగళవారం మాట్లాడుతూ క్రైస్తవులందరూ కలిసికట్టుగా ఉండి దేవుని ప్రార్థన మందిరంలో ప్రార్థనలు చేసే సేవకులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని నిరుపేద క్రైస్తవుల్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాం.మండల పరిధిలో నూతన కమిటీ అధ్యక్షులు కె ఇశ్రాయేలు టీ సీ సీ సభ్యులందరూ కలిసి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు ఇ ప్రకాష్ రావు సెక్రెటరీ జి దేవ సహాయం తల్లాడ మండలం . టీ సీ సీ మహిళా అధ్యక్షురాలు.డి దీవనమ్మ సత్తుపల్లి నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు ఐ కర్ణమ్మ ముఖ్య సలహాదారులు జై ఆనందరావు సులేమాన్,ఈ కార్యక్రమంలో జి బాబు ఆనందరావు ,ఈ ప్రకాష్రావు ,హరికృష్ణ ,టి కృష్ణ ,జి వెంకటేష్ , ఐ సల్మాన్, దేవ సేవకులకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# యువత అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే యువజన వికాసం సాధ్యపడుతుంది

- ఉయ్ లీడ్ రోల్ స్టేట్ కోఆర్డినేటర్ అంబేద్కర్



**బోనకల్,జులై 1,(ప్రజాజ్యోతి):**గోవిందాపురం(ఎల్) గ్రామ యువతకు జెండర్ ఈక్వాలిటీ, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు,యువజనుల వికాసానికి తీసుకోవాల్సిన చర్యల గురించి ఉయ్ లీడ్ రోల్ స్టేట్ కోఆర్డినేటర్ అంబేద్కర్ సారథ్వర్యంలో ఎఫర్ట్ మరియు ఉయ్ లీడ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువు తో పాటుగా జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు,టెక్నాలజీకి అనుగుణంగా ఉన్న కోర్సులను నేర్చుకున్నట్లయితే జీవితంలో త్వరగా సెటిల్ అయ్యే అవకాశం ఉంటుందనీ తెలిపారు.వీటితో పాటుగా సామాజిక అంశాలు అయిన జెండర్ ఈక్వాలిటీ మొదలగు వాటిపై అవగాహన కలిగి ఉండడంతో సమాజంలో కూడా ఒక మంచి యువజనులు గుర్తింపు పొందవచ్చని ఆయన అన్నారు,అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే వివిధ పథకాలు,ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాలను ఉపయోగించుకొని జీవితంలో ఎదగాలని ఆయన తెలిపారు,యువత అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే యువజన వికాసం సాధ్యపడుతుందని ఇలాంటి కార్యక్రమాల కోసం తమ సంస్థ ప్రత్యేకించి యువత కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు కరుణ,గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

- ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు సుధాకర్




**తిరుమ లాయ పాలెం, జూలై 15, ప్రజాజ్యోతి :** తిరుమ ల య పాలెం మండలం, పిండిప్రోలు గ్రామంలోని స్థానిక జి జె సి కళాశాల నందు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఏర్పాటు. ఎస్ఎఫ్ఐ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గాదె వరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ, విద్య రంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలే సరైన మార్గమని అన్నారు భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులందరూ విద్యారంగ సమస్యలపై పోరాడాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని, కళాశాలలో స్థానికంగా జనరల్ హాస్టల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, నూతన తరగతి గదిలోను నిర్మించాలని త్రాగునీరు, క్రీడా ప్రాంగణం మరుగుదొడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కళాశాల సమయానికి అనుగుణంగా ప్రభుత్వం బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు హరీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి పాల్గొన్నారు ఎస్ఎఫ్ఐ జి జే సి పిండిప్రోలు నూతన కమిటీకార్యదర్శి చరణ్, ఉప కార్యదర్శి రామ్ చరణ్అధ్యక్షుడు మౌలానా ఆజాద్, ఉపాధ్యక్షుడు లోకేష్ గర్ల్స్ కన్వీనర్ చరణ్య, గర్ల్స్ కో కన్వీనర్ భార్గవి, కమిటీ సభ్యులు, సారిక, లావణ్య , అక్షిత ,లిఖిత, శైలజ, వినీత, అఖిల్, లక్ష్మణ్, గణేష్సందీప్, బన్నీ, రాజు, రవి చరణ్, చింటూ, కాజా మొహమ్ముద్దిన్, వెంకటేష్, జస్వంత్, ధర్మతేజ, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సాంప్రదాయం ప్రదాయంతో సీతలా పండగ



**తల్లాడ, జులై 15 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం మల్సూర్ తండా గ్రామంలో. గ్రామ పెద్దల సమక్షంలో. మహిళలు నుత్యాలు ఆడుకుంటూ ఏడు భవానీలను పూజించుకుంటూ. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని పిల్లలు పెద్దలు. భారీ స్థాయిలో చేరుకుని సాతిభవాన్నిలను. పూజించారు ఈ సీతుల పండుగను లంబాడీల సాంప్రదాయ పద్ధతిలో ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో. లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్ దశరథ్ నాయక్. మాట్లాడుతూ మన సంప్రదాయం ప్రపంచంలోనే గొప్పది అని రాష్ట్రంలో మనమే ముందుగా పండుగ జరుపుకుంటామని. రాష్ట్రము దేశము సస్యశ్యామలంగా ఉండాలని. ఆ సాతిభవాన్ని పూజలు చేసిన తర్వాతే వర్షాలు బాగా కురుస్తాయని వారు అన్నారు పడి పంటలు బాగుండాలని, పంటలు పండటానికి ముఖ్య కారణం అయినా గోమాతలను, కాదేడ్లను, పూజించుకుంటూ రోడ్డు అటు నుంచి ఇటు దాటించుకుంటూ సాతి భవాని కొలుపుచేసుకునే గొప్ప రోజు అని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్. లింగయ్య నాయక్. మాజీ ఎంపీటీసీ మోహన్ నాయక్. మాజీ ఎంపిటిసి కృష్ణా నాయక్ మాన్సింగ్ నాయ క్.వాలియా నాయక్. సక్రియా నాయక్. మీరు నాయక్. అమర్ సింగ్ నాయక్. సక్రి బాయి. వాలిభాయి భీముని బాయి. దివిలి బాయి పాల్గొన్నారు.

# రెక్కల పురుగులతో చిరునోముల గ్రామ ప్రజలు ఇబ్బందులు

**బోనకల్,జూలై 15,(ప్రజాజ్యోతి ):**రెక్కల పురుగులు ఇళ్ల మీదకు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో ఏర్పాటు చేసిన సివిల్ సప్లై గౌడన్స్ ని మంగళవారం జిల్లా అధికారిని తనిఖీ చేశారు. గత కొన్ని రోజులుగా గౌడన్స్ లో నిల్వ ఉంచిన బియ్యంపై పురుగులు చేరకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుపోవడంతో కొన్నిరకాల రెక్క పురుగులు చేరి అవి గ్రామంలో ఇళ్ళ మీదకు రావడం వలన ఇబ్బందులు కలుగుతుందని గ్రామ ప్రజలు గౌడన్ ఇంచార్జ్ కి ఎన్ని సార్లు తెలియచేసిన కానీ పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేయడం జరిగినది. ఫిర్యాదుకు స్పందించిన జిల్లా అధికారులు మంగళవారం గోడౌన్ తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విపరీతంగా ఉన్న రెక్కల పురుగులకు జిల్లాఅధికారిని సైతం తట్టుకోలేక గోడౌన్ ఇన్చార్జి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.రెక్క పురుగుల నివారణకు రసాయనాలు పిచికారి చేయాలని గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గొల్లపల్లి మల్లేశ్వరరావు,మల్లాది లింగయ్య,కటారి నాగేశ్వరరావు, డోక్క భాస్కర్,గరపాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.